

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల. చిత్రంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం

**వారిని నమ్మితే నట్టేట మునుగుడే • ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల**

గోదావరిఖని, అక్టోబర్ 19: 'బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు తెరలేపాయి.. రెండు పార్టీలు కూడబలుక్కొనే బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తున్నాయి' అని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే వారిచ్చే ఆరు గ్యారెంటీలేమో కానీ రాష్ట్రంలో అంధకారం అలుముకోవడం ఖాయమని హెచ్చరించారు. అరవై ఏండ్లు పాలించిన ఆ పార్టీ ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు, కరెంట్ లాంటి కనీస వసతులు కల్పించలేదని విరుచుకుపడ్డారు. ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వాలని సాధ్యంకాని హామీలను గుప్పిస్తున్నదని మండిపడ్డారు. బూటకపు వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. గురువారం పెద్దపల్లి జిల్లా ఖని చౌరస్తాలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎంపీ వెంకటేశ్‌నేతకానీ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి ఉండేదని అన్నారు. అనేక మంది రైతులు రాత్రి కరెంట్‌కు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో అభివృద్ధి శరవేగంగా సాగిందని అన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రం పురగోమిస్తున్నదని చెప్పారు.



గురువారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్. చిత్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# ఆచరణ సాధ్యంకాని హామీలను నమ్మరు

- **కట్టంగూర్ రోడ్‌షోలో ఎంపీ బడుగుల**

కట్టంగూర్, అక్టోబర్ 19 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలు నమ్మరని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణలో గుప్పించిన హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కర్ణాటకలో గద్దెనెక్కిన కాంగ్రెస్ అక్కడ ఒక్క హామీని కూడా నెరవేర్చే పరిస్థితిలో లేదని విమర్శించారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల సమస్యల కోసం తీవ్రంగా కష్టపడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించాలని కోరారు.

# బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం

**రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ. చిత్రంలో డీసీసీబీ చైర్మన్ నాగభూషణం

ఖమ్మం, అక్టోబర్ 19: ఈ సారి ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో గురువారం స్థానిక నాయకుడు పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అందించిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం గులాబీదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తున్నట్టు తెలిపారు. ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసేందుకు వేలాది కోట్లు కేటాయించినట్టు చెప్పారు. తాజాగా మున్నేరుపై ఆర్‌సీసీ వాల్స్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల కాగా, ఇటీవల పనులకు శంకుస్థాపన చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. రూ.100 కోట్లతో గోళ్లపాడు చానల్‌ను ఆధునీకరించినట్టు చెప్పారు. సమావేశంలో మేయర్ నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో భారీ చోరీ

- **14 లక్షల నగదు, 10 తులాల బంగారం అపహరణ**

గద్వాల అర్బన్, అక్టోబర్ 19 : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో దొంగలు హల్‌చల్ చేశారు. గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన సునీత తండ్రి సుధాకర్‌రెడ్డితో కలిసి ఏడాదిగా జిల్లా కేంద్రంలోని సంతోశ్‌నగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు నివసిస్తున్నది. ఈ నెల 13న బంధువుల ఇంటికి వెళ్లింది. వారం రోజులుగా ఇంట్లో ఎవరూ లేరని గుర్తించిన దుండగులు బుధవారం అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలో ఉన్న 10 తులాల బంగారంతోపాటు ఇటీవల పొలం విక్రయించగా.. వచ్చిన రూ.14 లక్షల నగదును అపహరించారు. గురువారం ఊరు నుంచి ఇంటికొచ్చి చూడగా.. తాళం పగులగొట్టి ఉంది. బీరువా తెరిచి, వస్తువులు చిందరవందరంగా పడిఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## దసరాకు 13 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో 13 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తూ గురువారం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్-సత్రగాచి, నాందేడ్-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-నర్సాపూర్, విశాఖపట్నం-కర్నూల్ సిటీ స్టేషన్ల మధ్య ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపారు. ఈ రైళ్లు ఈనెల 20 నుంచి నవంబర్ 15 వరకు రాకపోకలు సాగిస్తాయని చెప్పారు.



గురువారం తరిగొప్పుల మండలం పోతారంలో సంక్షేమ పథకాలపై మహిళకు వివరిస్తున్న బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదు

- **ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు**
- **జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

తరిగొప్పుల, అక్టోబర్ 19 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, రాష్ట్రంలో సంక్షేమ పాలన అందాలంటే బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని ఎమ్మెల్సీ, జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోని సోలిపురం పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించుకొని.. సోలిపురం, పోతారం, అక్కరాజుపల్లి, మర్యాపురం, సర్వాపురం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పల్లా సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. మండలంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులకు పుష్కలంగా సాగునీరందించి మండలాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. ఒకప్పుడు గుక్కెడు తాగునీటికి అల్లాడిన ప్రజలకు సీఎం కేసీఆర్ సహకారంతో ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందిస్తున్నట్టు చెప్పారు. ప్రతి గ్రామానికి వందశాతం సీసీ రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, రైతులకు 24 గంటల కరెంట్ ఇలా అనేక పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయని చెప్పారు. బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎంపీపీ హరితా సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ పద్మజావెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాలలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్. చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే

- **ఆ పార్టీ అరవై ఏండ్ల పాలనలో అన్ని కష్టాలనే అనుభవించాం**
- **రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ ఫైర్**

కోనరావుపేట, అక్టోబర్ 19: సాధ్యం కాని హామీలిస్తున్న కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ఉచిత కరెంట్ ఖతమవుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హెచ్చరించారు. అరవై ఏండ్లు ఆ పార్టీకి అధికారమిస్తే ప్రజలకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. సాగు, కరెంట్ కష్టాలతో రైతాంగం ఆగమైందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల, పల్లిమక్త, కనగర్తి, ధర్మారం, మర్తనపేట, నాగారం, రాజన్నగొల్లపల్లి గ్రామాల్లో వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో బోరింగుల కాడా బిందెల బారులు కనిపించేవని, కానీ మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లానీరు అందుతున్నదని చెప్పారు. రాత్రి పూట కరెంట్ కారణంగా అనేక మంది రైతులు విషపు పురుగుల కాటు, కరెంట్ షాక్‌లకు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుండటంతో ఇప్పుడు రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని చెప్పారు. అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీకాంతారావును అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

# రేవంత్ మీటింగ్‌కు స్పందన కరువు

## కేటీకే-1వ గనిపై కార్మికులు లేక వెలవెల

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే-1 ఇంక్లైన్‌పై గురువారం ఉదయం జరిగిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మీటింగ్‌కు కార్మికుల నుంచి స్పందన కరువైంది. కార్మికులు లేక రేవంత్ మీటింగ్ వెలవెలబోయింది. రాహుల్ గాంధీ బస్సు యాత్ర గురువారం భూపాలపల్లికి చేరుకోగా ఉదయం 7.30 గంటలకు రేవంత్ రెడ్డి 1వ గనిపై గేట్ మీటింగ్‌కు హాజరయ్యారు. అంతకుముందే కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ నేతలు గనిపైకి చేరుకుని కార్మికులను సమీకరించే ప్రయత్నం చేశారు. ప్రచార రథంపై ఐఎన్‌టీయూసీ బ్రాంచి మాజీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య కార్మికులను సమీకరించడానికి చెమటోడ్చారు. 1వ గనిపైకి 7 గంటలకు ముందే జోగ బుచ్చయ్య, నాయకులు ప్రచార రథంపై ప్రసంగాలు ప్రారంభించారు. రేవంత్‌రెడ్డి వచ్చే వరకు కార్మికులు ఎటూ వెళ్లకుండా కాపాడుకుంటూ వచ్చారు. అయినప్పటికీ అప్పటికే కార్మికులు తమ విధుల్లోకి వెళ్లిపోయారు. 7.30 గంటలకు రేవంత్‌రెడ్డి గనిపైకి రాగా కార్మికులు లేక వెలవెలబోయింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మీటింగ్ కొనసాగించారు. వారు అధికారంలో ఉండగా కార్మికులకు సాధించిపెట్టిన హక్కుల గురించి చెప్పలేకపోయారు. చివరికి నేతలందరూ గండ్ర సత్యనారాయణరావుకు 20 ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని, ఈసారైనా గెలిపించాలని ఏకరువు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, నాయకులు పీ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జనక్ ప్రసాద్ తదితరులు గండ్ర సత్యనారాయణను ఈ సారైనా గెలిపించాలని ప్రాథేయపడ్డారు.




72198 21111 | BAJAJ FINANCE LTD - AF | BAJAJ SECURE • AMC • ROAD SIDE ASSISTANCE

నియమాలు మరియు నిబంధనలు వర్తిస్తాయి. *పల్సర్ N150 రకానికి ఎక్స్-షోరూమ్ ధర. వాస్తవ కలర్స్ మరియు ఎక్సెసరీస్‌లో మార్పు ఉండవచ్చు మరియు ప్రమాణిత పరికరంలో భాగం కావు. ప్రత్యేకమైన మోడల్స్ మరియు ప్రత్యేకమైన రాష్ట్రాలలో ఏఎమ్‌సి అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కోసం బజాజ్ డీలర్‌తో పరిశీలించండి. మూడో వ్యక్తి ద్వారా రోడ్‌సైడ్ సహకారం అందించడం జరుగుతుంది మరియు వారి నియమాలు మరియు నిబంధనలకు లోబడి ఉంటుంది.

**Authorised Dealers For Bajaj Auto Ltd.:** Karimnagar STANDARD BAJAJ 08782-276545, 9848576545, VENKAT BAJAJ 9703615888, 9390511059 • Mancherial MAHI BAJAJ 9000124645 • Adilabad SRR MOTORS 9491249451,9491159452. **Authorised Service Centre:** Jagithyal 8074576439, **9949565692**, SIRICILLA 8309314141, METPALLY 9866766607, KORUTLA 9440653412, HUSNABAD 9390511077, HUZURABAD 9440682444, JAMMIKUNTA 9966114435, KALWACHERLA 9550195295, KATARAM 8008793934,VEMULAWADA 9866838847, PEDDAPALLY 9849362096, ARMOOR 9866669181, Balkonda 9059412880, Banswada 6305184613, Nandipet 9493021116, BODHAN 9440414119, KAMAREDDY 9849852992, Kamarpally 9010686085, BHEEMGAL 9666609076, RAMAGUDAM 9912278650, JANNARAM 9440004495, BELLAMPALLI 9849686258, KAGAZNAGAR 9491344501, ASIFABAD 8074075400, CHENNUR 9949993645, LUXETTIPET 8074364716, NIRMAL 9059958417, 9010792792, Ichoda 9640138358, Utnoor 7569143884, 9494651329, NIRMAL 9912663515, BHAINSA 8341437171, KHANAPUR 9030750273 , KADEM 9030750273, GAJWEL 9848347349, MEDAK 7702014433, SIDDIPET 9133309650, PITLAM 9949812745